

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త


## మాదగద్రవ్యాల వినియోగం నేరం- జిల్లా ఎస్పీ



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 21, ప్రభాతవార్త** నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా స్థాయి ఎన్‌సీఓఆర్‌డీ(నార్కోటిక్ కోఆర్డినేషన్ మీటింగ్) కమిటీ సమన్వయ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ హరినారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో నిర్వహించారు. మత్తుపదార్థాలకు అలవాటుపడిన వారి జీవితాలను సర్వనాశనం కావడంతో పాటు, వారి కుటుంబాలు ఆర్థికంగా విచ్ఛినమై రోడ్డునపడతాయని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ వివరించారు. అన్ని శాఖలు మరింత సమన్వయంతో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు కొనసాగిస్తామని వివరించారు. మాదక ద్రవ్యాల నివారణకు పటిష్ట ప్రణాళికలు, జిల్లాలో గంజాయి ఉత్పత్తి ఎక్కడ ఉండకూడదని, అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి హెచ్చరించారు. మ్యాజిక్ మష్ రూమ్స్, మాదక ద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు జిల్లాలోని ఆర్టీసీ, రైల్వే రవాణా వ్యవస్థ, చెక్‌పోస్టులు, ఎంట్రీ పాయింట్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు. జిల్లాలో గంజాయి పంటల అక్రమ సాగుపై వ్యవసాయం, అటవీశాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఎన్‌డీపీఎస్ చట్టంపై గ్రామీణ ప్రాంతాలలో మాదక ద్రవ్యాల హానికరమైన ప్రభావాలపై, అక్రమ సాగుపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని, డార్క్ స్పాట్స్‌ను గుర్తించి, శివారు ప్రాంతాలు, ఆయా ప్రదేశాలలో లైటింగ్ ఏర్పాటు చేసి ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేశారు. పోలీసు, రెవెన్యూ, విద్యాశాఖ అధికారులు పాఠశాలలు, కళాశాలల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని పేర్కొన్నారు. జిల్లాలో వైద్యశాఖ మాదక ద్రవ్య వ్యసనం, పునరావాస కేంద్రాల పర్యవేక్షణ చేపట్టాలన్నారు. సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో తనిఖీలు నిర్వహించాలని వివరించారు. అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)హిమవతి మాట్లాడుతూ గంజాయి విక్రయ, అక్రమ రవాణాను ఛేధించి కేసుల నమోదు, ముద్దాయిల అరెస్టు, స్వాధీనం చేసుకున్న వివరాలు అరికట్టేందుకు చేపడుతున్న ప్రణాళికలను పీపీటీ ద్వారా వివరించారు. జిల్లా వ్యాప్తంగా కూడలి ప్రాంతాలలో హోర్డింగ్స్, ఫ్లెక్సీలు ఏర్పాటు, స్కూల్స్, కళాశాలలో 183 డ్రగ్ అబ్యూజ్ ప్రివెన్షన్ కమిటీలు ఏర్పాటు చేసి, గత నెలలో 26 విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అనంతరం ఎన్‌సీఓఆర్డీ కమిటీ స్టేక్ హోల్డర్స్ మాట్లాడుతూ వారివారి సలహాలు, సూచనలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ(అడ్మిన్)హిమవతి, డీఎంహెచ్ఓ, జిల్లా ఎస్సీ వెల్ఫేర్, డీఈఓ, టెర్రిటోరియల్ ఫారెస్ట్ ఆఫీసర్, సబ్ కలెక్టర్ కందుకూరు, జేడీ అగ్రికల్చర్, జాయింట్ కమీషనర్ కమర్షియల్ ట్యాక్స్, ఇండియన్ కోస్ట్‌గార్డ్ కమాండెంట్, ఆర్డీఓ, కేపీ పోర్ట్ సీఈఓ, ఇంటలిజెన్స్ అధికారులు, జిల్లా ఎస్ఈబీ అధికారులు, సెబ్ డివిజన్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికత విరాజిల్లేలా ఆలయ నిర్మాణాలు




**ఆత్మకూరు,నవంబర్21,ప్రభాతవార్త :** ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీలో ఆధ్యాత్మికత విరాజిల్లేలా ఆలయ నిర్మాణాలు జరుగుతున్నాయని , ప్రస్తుతం తిరుమల, తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు ద్వారా 62దేవాలయాలకు నిధులు మంజూరయ్యాయని నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులోని శ్రీధర్‌గార్డెన్స్‌లో మంగళవారం శ్రీవాణి ట్రస్ట్ ద్వారా ఆలయ నిర్మానాలకు తీసుకోవాల్సినచర్యల గురించి దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయం ఉన్న గ్రామం ఎప్పుడూ సుభిక్షంగా ఉంటుందని దేవాలయానికి వెళ్ళివచ్చిన వారికి మనసుప్రశాంతంగా ఉంటుందని పలువురికి మంచి చేయాలనే ఆలోచన చేస్తారని ఇందుకోసం ప్రతి పంచాయతీలో దేవాలయ నిర్మాణాలను చేపట్టేలా చర్యలు తీసుకున్నా మన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రతి పంచాయతీలో దేవాలయాల నిర్మాణాల కోసం అందరి సమిష్టి సహకారంతో కృషి చేశామన్నారు. వారం రోజుల వ్యవధిలలో 58దేవాలయాలను గుర్తించామని, దీనికి శ్రీవాణిట్రస్ట్ ద్వారా నిధులు మంజూరుచేశారన్నారు. అనంతసాగరం సోమేశ్వరస్వామి ఆలయం, హరిస్వామి దేవాలయం, చేజర్లలోని శ్రీదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయం, సంగంలోని శ్రీసీతారామాలయాల నిర్మాణాలకు 2.50కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఆధ్యాత్మికశోభను సంతరించుకునే విధంగా చేయాలనే సంకల్పానికి సహకారం అందించిన అందించిన ఉప ముఖ్యమ ంత్రి , రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణ, టిటిడి పూర్వపుచైర్మెన్ వై.వి.సుబ్బారెడ్డి, ప్రస్తుత చైర్మెన్ భూమన కరుణాకర్‌రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరుజిల్లాలో 99దేవాలయాలు మంజూరయితే అందులో 80శాతం అంతే దాదాపు 58 దేవాలయాల నిర్మాణాలకు ఆత్మకూరు నియోజకవర్గంలోనే అందచేశారన్నారు. తివిషయమై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన మన నియోజకవర్గానికి అందజేసిన ఈనిధులతో నిర్మించే దేవాలయాలను ఆయన జన్మదినం నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మెట్టప్రాంతమైన ఆత్మకూరు నియోజకవర్గం జిల్లాలో 0వ స్థానంలో నిలిచిందని రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఆత్మకూరు నియోజకవర్గంలో అందరూ తమ సహకారం అందిస్తే 10సంవత్సరాల కాలంలో జిల్లాలో ఆత్మకూరు నియోజకవర్గాన్ని మొదటి స్థానంలో నిలుపుతామన్నారు. అంతకు ముందు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డిల చిత్రపటాలకు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి నివాళులర్పించారు. అనంతరం వేదపండితులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి వేదాశీర్వాదం అందజేసి తిరుమల తిరిఉపతి దేవస్థానం తరపున ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం ప్రసాదాన్ని పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనరల్ జె.శ్రీనివాసరావ్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.మురళీమోహన్, వాస్తు ప్లానింగ్ అసిస్టెంట్ స్థపతి పి.సురేంద్ర, శ్రీవాణి ట్రస్ట్ ఇన్‌చార్జ్ పి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐసీడీఎస్ అధికారులతో సమీక్షా సమావేశం



**నెల్లూరు అర్బన్,నవంబర్21,ప్రభాతవార్త** మంగళవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్,సిడిపిఓలు,అసిస్టెంట్ సిడిపిఓలతో సమావేశమై స్త్రీ,శిశు సంక్షేమ శాఖ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు,తల్లులు,0-6 సంవత్సరాల వయస్సు పిల్లల సంక్షేమానికి అమలు చేస్తున్న కార్యక్రమాల పురోగతి లక్ష్యాలపై సెక్టార్ వారిగా, ప్రాజెక్టు వారీగా సమీక్షించి పలు సూచనలు,ఆదేశాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్ర పరిధిలో గల గర్భవతులు,తల్లులు,పిల్లల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ముఖ్యంగా రక్తహీనత కలిగిన గర్భవతులు,బాలింతలు,తక్కువ ఎత్తు,బరువు కలిగిన పిల్లల, ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా పిల్లల ఆధార్ నమోదు ప్రక్రియ నూటికి నూరుశాతం పూర్తి చేయాలన్నారు.గ్రోత్ మోనటరింగ్ రిజిస్టర్ సక్రమంగా నిర్వహించాలని,లెక్కల్లో తేడాలు నమోదు చేస్తే సంబంధిత వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు.హోమ్ రేసన్‌ను పంపిణీ చేసినట్లయితే సంబంధిత అంగన్వాడీ టీచర్స్‌పై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,ఊసిడిఎస్‌పిడి ని ఆదేశించారు.విధి నిర్వహణలో అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరగుతుందని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.సిపిడిఓలు,సూపర్వైజర్లు,ప్రతినెలా కనీసం 50విజిట్స్ తగ్గకుండా రక్తహీనత ఉన్న గర్భవతులు,పిల్లలు గృహాలను సందర్శించి వారుక్రమం తప్పకుండా పౌష్టికాహారం,ఐరన్ మాత్రలు తీసుకుంటున్నారా లేదా పర్యవేక్షించాలన్నారు.ఈ విజిట్స్‌కు సంబంధించి ప్రతి వారం నివేదికను అందజేయాలని జిల్లా కలెక్టర్,ఐసిడిఎస్ పిడిని ఆదేశించారు.ఈ సమావేశంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేన సుజన,సిడిపిఓలు,అసిస్టెంట్ సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## వాసిలివద్ద ఆర్టీసి డ్రైవర్‌పై మూకుమ్మడి దాడి

### -ఆత్మకూరు పోలీసులకు ఫిర్యాదు

**ఆత్మకూరు,నవంబర్21,ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కావలి సమీపంలో ఆర్టీసి డ్రైవర్‌పై మూకుమ్మడి దాడి జరిగి రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసి ఉద్యోగులు నిరసన వ్యక్తం చేసి తీవ్ర సంచలనానికి దారి తీసింది. ఈ సంఘటన మరువకముందే ఆత్మకూరు మండలం వాసిలివద్ద మంగళవారం ఈతరహా సంఘటన చోటు చేసుకుంది. ఆర్టీసి అధికారులు , ప్రత్యక్షుల కథనం మేరకు సంఘటనా వివరాలిలా ఉన్నాయి. ఆత్మకూరు ఆర్టీసి డిపోకు చెందిన అద్దె బస్సు సర్వీసు నెల్లూరు నుంచి డ్రైవర్ ఫిరోజ్‌ఖాన్ ఆత్మకూరు వైపు వస్తూ వాసిలి స్టేజ్‌వద్ద ఆగారు. సుమారు 30మంది ప్రయాణీకులు వాసిలి వద్ద వేచి ఉన్నారు. అప్పటికే బస్సులో ప్రయాణీకుల సంఖ్య ఎక్కువగా ఉండడంతో వాసిలివద్ద 10మంది విద్యార్థులు బస్సు ఎక్కిన తర్వాత విధుల్లో ఉన్న మహిళా కండక్టర్ బస్సును బయలుదేరమని సిగ్నల్ ఇచ్చారు. దీంతో బస్సు డ్రైవర్ ఫిరోజ్‌ఖాన్ బస్సును కదిలిస్తుండగా వాసిలివద్ద వేచి ఉన్న ప్రయాణీకుల్లో కొందరు కోపోద్రిక్తులై డ్రైవర్ ఫిరోజ్‌ఖాన్‌ను , ఆర్టీసి సహ ఉద్యోగి అయిన రవికుమార్‌ను గాయపరిచారు. ఈసమాచారాన్ని ఆత్మకూరు డిపో మేనేజర్ కరిమున్నీసాకు సమాచారం ఇచ్చారు. ఆమె ఆదేశాల మేరకు డ్రైవర్ ఫిరోజ్ ఖాన్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## కబడ్డీ పోటీల్లో సత్తా చాటిన కొత్తసత్రం విద్యార్థులు

**కావలి రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త** కొత్తసత్రం హైస్కూల్ విద్యార్థులు కబడ్డీ అండర్-14, అండర్-19, అండర్-19 విభాగాలలో సత్తాచాటారు. నేషనల్ స్పోర్ట్స్ ప్రమోషన్ ఆర్గనైజేషన్ (ఎన్ఎస్‌పివో) రికగ్నైజ్‌డ్ బై మినిస్ట్రీస్ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో 2023 ఎపి స్టైర్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్‌లో భాగంగా చిత్తూరు జిల్లా అరకొండలో జరిగిన కబడ్డీ విభాగాలలో కొత్తసత్రం విద్యార్థులు తమ ప్రతిభాను చాటిచెప్పారు. అండర్-14 బాలికలలో ద్వితీయ స్థానంలో, అండర్-14 బాలురలో మొదటి స్థానంలో, అండర్-17లో బాలికలు మొదటి స్థానంలో, అండర్-17లో బాలురు ద్వితీయ స్థానంలో, అండర్-19లో బాలురు మొదటి స్థానంలో గెలుపొందారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పిడిమురళి విద్యార్థులను అభినందించారు.

## తెరపివ్వని వర్షం

గత మూడు రోజులుగా జిల్లావ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. సోమవారం ఉదయం నుంచి మంగళవారం సాయంత్రం వరకు విడతల వారీగా భారీ వర్షం కురిసింది. నెల్లూరు నగరంలో ఎక్కడచూసినా వర్షపునీరే.. కొన్ని ప్రాంతాల్లో రోడ్లపై మోకాలిలోతు వర్షపునీరు ప్రవహించింది. ఇప్పటికే నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరో మూడు రోజులు వర్షాలు ఉండడంతో వర్షంతో ఇంట్లో నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది.

ఫోటోలు: నందా మాల్యాద్రి












## బెస్ట్ ఫిషరీష్ స్టేట్‌గా ఏపి



**నెల్లూరు అర్బన్,నవంబర్21,ప్రభాతవార్త** మత్స్యకార రంగంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకొచ్చిన సంస్కరణలు సత్ఫలితాలను ఇస్తున్నాయని,మన రాష్ట్రాన్ని బెస్ట్ ఫిషరీస్ స్టేట్‌గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం ఇందుకు నిదర్శనమని రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు పేర్కొన్నారు.మంగళవారం ఉదయం ప్రపంచ మత్స్యకార దినోత్సవం పురస్కరించుకుని తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి ఓఎన్జిసి పైప్‌లైన్ తవ్వకాలతో జీవనోపాధి కాల్పోయిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ,కాకినాడ జిల్లాలకు చెందిన మత్స్యకారుల కు నష్టపరిహారాన్ని ముఖ్యమంత్రి బటన్ నొక్కి వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు.ఈ కార్యక్రమానికి కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాలు నుంచి వర్చువల్‌గా తిరుపతి ఎంపీ గురుమూర్తి,ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి,సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య,జిల్లా కలెక్టర్ హరినారాయణన్ హాజరైయ్యారు. మత్స్యశాఖ కమిషనర్ కన్నబాబు రాష్ట్రంలో మత్స్య,ఆక్వా రంగాల అభివృద్ధికి చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు.

**దశాబ్ధాల కల పులికాట్ ముఖద్వారం......** ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా 160కోట్ల రూపాయలను మత్స్యకారుల ఖాతాలకు ముఖ్యమంత్రి జమ చేయడం చాలా సంతోషంగా ఉందని తిరుపతి పార్లమెంట్ సభ్యులు గురుమూర్తి అన్నారు.దశాబ్ధాల పులికాట్ ముఖద్వారం పూడికతీత పనులను నేడు ముఖ్యమంత్రి ప్రారంభించాల్సి ఉండగా,వర్షం కారణంగా కార్యక్రమం రద్దుయిందని,వచ్చే నెలలో ముఖ్యమంత్రి ఈ పనులను ప్రారంభించేందుకు సంసిద్ధంగా ఉన్నారని చెప్పారు.ఈ పనులపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సాధించారని చెప్పారు.

**మాటనిలబెట్టుకున్న సీఎం: ఎమ్మెల్యే కిలివేటి** ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా నాయుడుపేటలో పర్యటించిన జగన్మోహన్ రెడ్డి, సూళ్లూరుపేట ప్రాంత మత్స్యకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చేందుకు పులికాట్ ముఖద్వారం పునరుద్ధరణకు శ్రీకారం చుట్టడం చాలా సంతోషంగా ఉందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే సంజీవయ్య చెప్పారు.వచ్చేనెలలో ఈ ప్రాంతంలో పర్యటించిన ముఖ్యమంత్రి పులికాట్ ముఖ ద్వారం,కాలంగినదిపై బ్రిడ్జి మొదలైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు.పులికాట్ ముఖద్వారం పూడికతీత వలన సముద్ర జలాల పులికాట్ సరస్సులోకి ప్రవేశిస్తామని,దీంతో సుమారు 20వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయని వివరించారు.గతంలో ఎన్నోసార్లు పులికాట్ ముఖద్వారం పనులను చేపట్టాలని విన్నవించినా ఫలితం లేదని,ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్‌బాబు,ఎన్‌డిసిసి బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, మత్స్యశాఖ అధికారులు నాగేశ్వరరావు, రంగనాథ్ బాబు, ఎస్.శ్రీనివాసులు,మెరైన్ జెబి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## బాలికల హాస్టల్లో వర్షపునీరు నిలవకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్21,ప్రభాతవార్త** నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతమైన స్థానిక 38వ డివిజన్ మద్రాస్ బస్టాండ్ సమీపంలోని పొనికా కనకమ్మ బాలికల పాఠశాల,సంక్షేమ వసతి గృహంలో చేరిన వర్షపునీటిని యుద్ధప్రతిపదికన తొలగించి విద్యార్థినులకు అసౌకర్యం కలగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను మేయర్ స్రవంతి జయవర్ధన్ ఆదేశించారు.పాఠశాల,సంక్షేమ వసతిగృహం ప్రాంగణాన్ని స్థానిక కార్పొరేటర్ దాసరి అమృత,నగరపాలక సంస్థ అధికారులతో కలిసి మేయర్ మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వసతిగృహంలో ప్రస్తుతం 50మంది వరకు విద్యార్థినులు ఉంటున్నారని,గత రెండు రోజులుగా కురుస్తున భారీ వర్షాలకు ప్రాంగణమంతఆ వర్షపునీరు చేరి పాఠశాల నిర్వహణకు అంతరాయం ఏర్పడం తమ దృష్టికి వచ్చిందన్నారు.వసతిగృహానికి అనుసంధానంగా ఉన్న డ్రెయిన్ కాలువ స్తంభించిపోవడం వలన వరదనీరు మొత్తం ప్రాంగణంలోకి రావడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యారని స్థానిక కార్పొరేటర్ దాసరి మంజుల తెలియజేయడంతో వసతిగృహం పరిసరాలను పరిశీలించారు.తాత్కాలిక చర్యలలో భాగంగా వర్షపునీరు చేరిన ప్రాంతాలలో మట్టిని తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేయనున్నామని మేయర్ తెలిపారు.అవసరమైన సందర్భంలో నీఇని మోటర్లతో బయటకు తోడివేసి దోమల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మేయర్ పేర్కొన్నారు.నెల్లూరు పార్లమెంట్ సభ్యులు,రూరల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక నిధులతో మంజూరు చేసిన డ్రెయిన్ కాలువలు,రోడ్ల నిర్మాణాల పనులను త్వరలోనే ప్రారంభించనున్నామని మేయర్ తెలిపారు.నూతన మౌళిక వసతుల కల్పనతో భవిష్యత్తులో వసతిగృహానికి వర్షపునీరు సమస్య ఉండబోదని మేయర్ స్పష్టం చేశారు.

## జొన్నవాడలో వేడుకగా లక్షదీపోత్సవం



**బుచ్చి నవంబర్ 21 ప్రభాతవార్త** కార్తీకమాసం మొదటి సోమవారం పురస్కరించుకొని పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో లక్షదీపోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. జ్యోతి ప్రజ్వలనతో లక్షదీపోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు మాట్లాడుతు కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో, ఉభయకర్తలు నెల్లూరుకి చెందిన పందిళ్లపల్లి హేమంత్‌రెడ్డి,సింధు వ్యవహరించారు.ఈకార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు పాల్గోన్నారు.కార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ విరుపార్శుల గిరికృష్ణా ,పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

## అర్హులైన వారందరినీ ఓటర్లుగా చేర్చండి



**నెల్లూరు కార్పొరేషన్,నవంబర్21,ప్రభాతవార్త** నగరపాలక సంస్థ పరిధిలోని అర్హులు అందరినీ గుర్తించి,సంబంధిత ఫారంలను క్షుణ్ణంగా పరిశీలించి, ఓటర్ల జాబితాలో చేర్చించాలని కమిషనర్ వికాస్ మర్మత్ ఎన్నికల విభాగం సిబ్బందిని ఆదేశించారు.ఎన్నికల విభాగం అధికారులు, సూపర్వైజర్లు,సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని డాక్టర్ ఏ.పి.జే అబ్దుల్ కలాం సమావేశమందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ డిసెంబర్ నెల 9వ తేద వరకు సిటీ నియోజకవర్గ పరిధిలో అన్ని సచివాలయాలలో అర్హులైన ఓటర్ల నుంచి ఫారంలను సేకరించాలని సూచించారు.ఇప్పటివరకు ధరఖాస్తులు ఇంకా పెండింగులో ఉన్న ప్రతి ఒక్క ధరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి ఓటరు ముసాయిదా జాబితాలో మార్పు,చేర్పులు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఏ.ఈ.ఆర్.వోలు దేవికుమారి,నిర్మలానంద బాబా, శ్రీనివాసులు, దశయ్య,సూపర్వైజర్లు, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల డిస్ప్లే బోర్డు ఆవిష్కరణ



**బుచ్చి నవంబర్ 21 ప్రభాతవార్త** :బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ఇస్కపాళెం సచివాలయంలో సంక్షేమపథకాల డిస్ప్లే బోర్డు ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు,మండల పార్టీ కన్వీనర్ చెర్లో సతీష్‌రెడ్డి,వైసిపినాయకులు కోడూరు మధుసూదన్‌రెడ్డి ఆవిష్కరించారు.దీనికి ముందు జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమపథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ పెంచలశ్యామ్, సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గొన్నారు.

## కులగణనను నిబద్ధతతో పూర్తి చేయండి



**వరికుంటపాడు,నవంబర్ 21,ప్రభాతవార్త :** ప్రభుత్వం చేపట్టిన కులగణన ను సంబందిత అధికారులు నిబద్ధతతో పూర్తి చేయాలనీ తహాశీల్దార్ నేలపాటి మల్లికార్జున,ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి లు అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో కులగణన పై రెండవ రోజు శిక్షణ కార్యాక్రమములో విరువూరు,తూర్పు రొంపిదొడ్ల, వేంపాడు, జి. కొండాౌ ఒడ్డిపల్లి సచివాలయాల పరిధిలోని సిబ్బంది ,వాలంటీర్లకు నిర్వహించారు.ఈ సందర్భంగా తహాశీల్దార్ నేలపాటి మల్లికార్జున మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి పనిని భాధ్యత వహించి నిబద్ధతతో చేయాలన్నారు.ఎదో నామమాత్రంగా కాకుండా ప్రతి పని ప్రజలకు అందేలా చూడాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రతి ఇంటికి తిరిగి ఖచ్చితమైన సమాచారం సేకరించి,ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను అందరూ సమన్వయం చేసుకుంటూ పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమములో ఈఓఆర్డి సికిందర్,పంచాయతీ కార్యదర్శులు శివ కుమార్,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల వార్షిక తనిఖీ నిర్వహించిన ఎంఇఒ



**మర్రిపాడు,నవంబర్21,ప్రభాతవార్త :** మండలంలోని కేతిగుంట ప్రాథమిక పాఠశాలలో ఎంఇఒ -2 ధనలక్ష్మి వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల రికార్డులను, విద్యార్థుల నోట్‌పుస్తకాలు, వర్క్‌బుక్స్, విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈకార్యక్రమంలో పొంగూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, ఎంఆర్‌జి రాజేంద్రకుమార్, సిఎంఆర్‌జి కస్తూరయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేష్, సహోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల బోర్డు ఆవిష్కరణ



**సైదాపురం, నవంబర్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబందించిన పథకాల బోర్డును మండల పరిధిలోని గులించర్ల గ్రామంలో ఉన్న సచివాలయంలో మంగళవారం అధికారులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, వైసీపీ నాయకులు నలమారు రామ్‌గోపాల్‌రెడ్డి, మాలకొండారెడ్డి, కృష్ణారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ శివరామయ్య, ఎంపీటీసీ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి వైష్ణవి, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

## డిసెంబరు 2,3 తేదిల్లో కొత్త ఓటర్లు నమోదు చేసుకోవాలి

**కావలి రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త** : డిసెంబరు 2,3 తేదిలలో ఓట్ల చేర్పులు, మార్పులు, తొలగింపులకు ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. బిఎల్‌వోలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో వుండి ఓటర్లను నమోదు చేసుకుంటారని తెలిపారు. నమోదుకు అవసరమైన పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, 10వ తరగతి మార్కు లిస్ట్, ఆధార్ కార్డు, రేషన్ కార్డు కాపీలను బిఎల్‌వోలకు ఇవ్వాలని తెలిపారు. బిఎల్‌వోల నుండి రసీదులు తీసుకోవాలని కోరారు.

## గ్రంధాలయ భవనాన్ని నిర్మించాలి

**కావలి రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త** : కావలి ప్రభుత్వ శాఖ గ్రంధాలయానికి శాశ్విత భవనం నిర్మించాలని సామాజిక ఉద్యమ కార్యకర్త యం.మాలకొండారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. కావలిలోని ప్రభుత్వ శాఖ గ్రంధాలయం అద్దె భవనంలో వుందని తెలిపారు. ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి శాశ్వత భవనం నిర్మించాలని ఇటీవల జిల్లా అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. కావలిలో జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అర్జీ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థలాన్ని కేటాయించి భవనాన్ని నిర్మించాలని కోరారు.



# జగదేవిపేటలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే



**ఇందుకూరుపేట, నవంబర్ 21, ప్రభాతవార్త** : మంగళవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండలంలోని జగదేయపేట సచివాలయంలో పశుగణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల పక్షపాతి మన ముఖ్యమంత్రి పేదల కోసం 33 సంక్షేమ పథకాలు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అమ్మఒడి పథకం అయితేనేమి ఆసరా అయితేనేమి చేయూతనైతేనేమి రైతు భరోసా అయితేనేమి కంటి వెలుగు అయితేనేమి ఇంకా ఎన్నో పథకాలు చేదోడు చేయూత పథకాలు పేద ప్రజలకు అందజేసిన మన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా వైద్య విధానంలో కూడా ఆరోగ్యశ్రీ గతంలో 1033 జబ్బులకు అనుమతి ఉండేది, నేడు జగనన్న ప్రభుత్వంలో మూడు వేలకు పైగా జబ్బులకు ఆరోగ్యశ్రీ వర్తిస్తుంది. జిల్లాలో కార్పొరేట్ హాస్పిటల్లో కాక ఇతర రాష్ట్రాల కార్పొరేట్ హాస్పిటల్లో కూడా ఉచిత వైద్యం అందించి ఆరోగ్యశ్రీని అందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.. జగనన్నే ఎందుకు కావాలంటే మన పేద ప్రజలు ఆర్థికంగా ఎదిగే దానికి మన పిల్లలు భాగా చదువులు చదివే దానికి అక్కాచెల్లెళ్లకి లోన్లు ఇచ్చి వారి కుటుంబానికి ఆర్థికంగా ఎదిగే దానికి రైతుల పంటలకు పెట్టుబడి సాయం అందించే జగనన్న అన్ని వర్గాలకు అందరికి సహాయం చేస్తున్న ముఖ్యమంత్రిని మనం మరలా ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని, అలాగే నిరంతరం మన నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకుపోతున్న మన ఎమ్మెల్యే ప్రసన్న కుమార్‌రెడ్డి కూడా మనం ఆశీర్వదించాలని, సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి మన వాలంటీర్లు, నాయకులు వాళ్ళకి తెలియజేసి మన ప్రభుత్వానికి జగనన్నను మరలా మనందరం ఎన్నుకొని మనకు అనేక సంక్షేమ పథకాలు రావాలంటే మరలా జగన్‌మోహన్‌రెడ్డినే చేసుకొని ప్రజా సంక్షేమ పథకాలు అందించే మన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, బందెళ్ళ రమణయ్య, సునీల్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, అబ్బాయిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, యాదయ్య, ఎంపీటీసీ, గ్రామనాయకులు పాల్గొన్నారు.

## 10న విజయవాడలో రాష్ట్ర స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభను జయప్రదం చేయండి



**నెల్లూరు అర్బన్,నవంబర్21,ప్రభాతవార్త** : రాష్ట్రంలోని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఐక్యతను చాటుతూ డిసెంబర్ 10వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్స్‌లో జరుగు రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభకు నెల్లూరు జిల్లా నఉండి అధిక సంఖ్యలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రరాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్‌బాబు పిలుపునిచ్చారు.మహాసభకు సంబంధించి నెల్లూరు రెవెన్యూ భవన్లో అమరావతి నాయకులతో కలిసి పోస్టర్,కరపత్రం ఆవిష్కరించి సన్నాహక సమావేశాన్ని నెల్లూరు జిల్లా కమిటీ వారు నిర్వహించారు.ఈ సమావేశానికి కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్‌బాబు,ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ మురళీ,ఏపీ జెఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు.మహాసభకు గౌరవ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి,గౌరవ మల్లాది విష్ణు తదితరులు హాజరవుతారని,ఈ సభకు రాష్ట్రం నలుమూలల నఉండి అన్ని శాఖల ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు.మహాసభకు రాకుండా నిర్లక్ష్యం చేస్తే ఔట్సోర్సింగ్ రానున్న కాలం ఇబ్బందులు తప్పవని అందరూ తప్పనిసరిగా 10వ తేదీన విజయవాడ జరుగు రాష్ట్రస్థాయి మహాసభకు హాజరవ్వాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ఛైర్మన్ అక్కెన మహీధర్‌బాబు,జనరల్ సెక్రటరీ విజయకుమార్,ట్రెజరరీ మస్తానయ్య,జిల్లాలోని అవుట్సోర్సింగ్ ఉద్యోగ సంఘం నాయకులు , ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కులగణన పారదర్శకంగా నిర్వహించాలి



**కలిగిరి, నవంబర్21, ప్రభాతవార్త;** కలిగిరి మండలంలో జరుగుతున్న కుల గణన ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని యంపిడిఓ వెంకటేశ్వర్లు తెలిపారు.మంగళవారం కలిగిరి యంపిడిఓ కార్యాలయంలో కులగణనపై వాలెంటీర్లు, సచివాలయ శిబ్బందితో శిక్షణాకార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా యంపిడిఓమాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగనన కార్యక్రమం సుమారు 100సంవత్సరాల అనంతరం ఇప్పుడు జరుగుతుందన్నారు.అలాంటి కార్యక్రమాన్ని ఇప్పుజరుగుతున్నందున ప్రతి అధికారి ప్రత్యేక ౘద్ద తీసుకుంటారన్నారు. అంతేడాక కలిగిరి మండలంలోని 14సచివాలయాలకు 14మంది ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో కులగణన జరుగ నుందన్నారు. అందువలన కులగననకు వెళ్లే వాలెంటీర్లు సచివాలయ సిబ్బంది ఎంతో బాద్యతతో ఈ కార్యం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ప్రతికుటుంబాన్ని కలిసి వారి స్తితి గతులు, వారిపరిస్తితిలు నమోదు అనంతరం ఇంటి పెద్దచేత తంబవేయించుకోవాలనిఎట్టిపరిస్తితిలో పొరపాట్లు జరగరాదన్నారు. అదేవిదంగాఈరోజు శిక్షణకార్యమ్రానికి రాని సచివాలయ శిబ్బంది 23న కార్యాలయంలో జరిగే శిక్షణా కార్యక్రమానికి హాజరుకావాలన్నారు.ఈ కార్యక్రమంలో 122మంది సచివాలయ శిబ్బంది,239 మందివాలెంటీర్లపాల్గొన్నారు.ఈకార్యమ్రంలో యంఇఓజి. సురేష్,ఎపిఓశ్రీనివాసులు పాల్గొన్నారు.

## గ్రందాలయ వారోత్సవాల్లో బహుమతుల ప్రదానం

**కలిగిరి, నవంబర్21, ప్రభాతవార్త;**56వ, జాతీయ గ్రందాలయ వారోత్సవాల్లో బాగంగా కలిగిరి శాఖ గ్రందాలయంలో వారోత్సవల ముగింపులో బాగంగా వివిదరకాల పోటీల్లో గెలుపొందిన పాఠశాల విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేయించారు.కలిగిరి గ్రంధాలయ శాఖలో గ్రందాలయ అధికారి ఎ.సురేంద్రబాబు ఆద్వర్యంలో ఈనెల16, 17 తేదీలలో గ్రందాలయ వారోత్సవాల్లో బాగంగా వివిదరకాల వకృత్వ,వ్యాస రచన ,చిత్ర లేఖనం లలో పోటీలు నిర్వహించారు. అందులో గెలుపొందిన విద్యార్ధులకు కలిగిరి జడ్పీహైస్కూల్ ప్రదానో పాధ్యాయులు భీమేశ్వరరావు చేతులమీదుగ బహుమతుల ప్రదానం చేశారు. వివిదపాఠశాల ఉపాధ్యాయులు, పాఠకులు, అదికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# మోటార్స్,లారీ టైర్లు దొంగలించే నేరస్తులు అరెస్టు

**ముత్తుకూరు,నవంబర్21,ప్రభాతవార్త** మండలంలోని పలుచోట్ల వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను మంగళవారం ముత్తుకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఇటీవల మండలంలోని బలిజపాలెం,సుబ్బారెడ్డిపాలెం,కొల్లమిట్ట,తాళ్లపూడి పొలాల్లో తరచుగా మెటార్ల దొంగతనాలు జరుగుతుండటంతో నెల్లూరు జిల్లా ఎస్పీ తిరుమలేశ్వరరెడ్డి,క్రైమ్ అడిషనల్ ఎస్పీ హిమవతి,డిఎస్పీ వీరాంజనేయులు,సర్కిల్ ఎస్సై వెంకట రెడ్డి,శివకృష్ణారెడ్డి సిబ్బందితో కలిసి ప్రత్యేక బృందంగా ఏర్పడి ఈ కేసును ఉదయం 8గంటలకు చేధించినట్లు తెలిపారు.మంగళవారం ఉదయం 8గంటలకు ముత్తుకూరులోని కొల్లమిట్ట ప్రాంతలో ముగ్గురు నేరస్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 22మోటర్లు,8లారీ టైర్లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ కేసును చేధించిన సిబ్బందిన రివార్డు అందించి వారిని అభినందించారు.



## బ్రహ్మదేవంలో అయ్యప్పలకు అన్నదానం

**ముత్తుకూరు,నవంబర్21,ప్రభాతవార్త** మండలంలోని బ్రహ్మదేవం గ్రామ అరాధ్యదైవం షిరిడీసాయిబాబా మఠం ప్రాంగణంలో కార్తీకమాసం సందర్భంగా అయ్యప్ప భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. ఈ నేపథ్యంలో మొట్టమొదటిసారిగా ఈ గ్రామంలో అయ్యప్ప మాల ధరించిన భక్తులకు అన్నదారం చేసే కార్యక్రమాన్ని మండల వైసీపీ అధ్యక్షులు మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభించారు.ఆయనతో పాటు స్థానిక ఎస్సై శివకృష్ణారెడ్డి ఉన్నారు.కార్తీకమాసం ముగిసేంతవరకు అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం కొనసాగిస్తామని దాతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కైలాస నాదేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ కట్టా సుబ్రహ్మణ్యం,మండల కోఆప్షన్ సభ్యులు జమీల్,మైనార్టీ నాయకులు మస్తాన్,టీపీ గూడూరు మండల నాయకులు తూపిలి శ్రీధర్‌రెడ్డి,గ్రామస్తులు,అయ్యప్పభక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల శ్రేయస్సు కోసం ఎన్ని వేషాలు అయినా వేస్తా
## పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



**బుచ్చి నవంబర్ 21 ప్రభాతవార్త** రైతుల సాగునీటి కోసం ఆందోళన చేసిన మమ్మల్ని కోవూరు శాసనస భ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి దశరా వేషగాళ్ళుగా అభివర్ణించారు. ప్రజల శ్రేయస్సు కోసం నేను ఎన్ని వేషాలు వేసేందుకు అయిన సిద్ధమని కోవూరు తెలుగుదేశం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి స్పష్టం చేశా రు. బుచ్చిరెడ్డిపాళెంలోని జూగుంటపురుషోత్తమ్ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మా ట్లాడుతు నేను సంవత్సరం రోజుల క్రితం నియోజకవర్గ బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి ప్రజలకోసం అనేక పోరాటాలు చేశానని తెలుగుదేశం నాయకులు ఇప్పటికిప్పుడు ప్రజలలోకి రాలేదని అన్నారు. ఇరిగేషన్ ఎస్ఇ ఈ సారి వరిపంటకు నీళ్ళు ఇచ్చేది లేదని 20 రోజుల క్రితం చెబితే వెంటనే మేము జిల్లా కలెక్టర్‌ని కలవడం జరిగిందని, ఆలాగే ఉద్యమం చేయడం జరిగిందని అన్నారు. మీరు కేవలం ఐఎబి సమావేశంలో ఒక్క నిమిషం పాటు మాట్లాడి మేము మొదటి కారుకు నీరు తీసుకొని వచ్చామనిడం విడ్డూరంగా ఉందని అన్నారు. 13 టిఎంసిలు నీరు ఉన్నప్పుడే మొదటి కారు ఇచ్చారు. 29 టిఎంసిలు సోమశిలలో ఉంటే ఎందుకు ఇవ్వరని మేము ఉద్యమం చేయడం పట్ల మీరు వ్యంగ్యంగా మాట్లాడడం సరికాదని ప్రజలు దీనిని గమని స్తున్నారని ఆయన స్పష్టం చేశారు. మేము వరదల సమయంలో కనబడలేదని మీరు మాట్లాడా రు. ని యోజకర్గంలో ప్రజల్ని అడుగుదాం! వరదలు వచ్చిన 8 రోజుల తరువాత నీళ్ల తగ్గిపోయిన తరువాత మీరు కనబడ్డారు. అనేక చోట్ల ప్రజలు మిమ్మల్ని అడ్డుకోలేదా అని ఆయనప్రశ్నించారు. కరోనా సమయంలో మేము కనబడలేదా మా సొంత డబ్బులతో ప్రజలకు నిత్యావసర సరుకులు ఇండ్లకు వెళ్లి అందించాం. మీరు కంపె నీల వద్ద డబ్బులు వసూలు చేసి ప్రజల్ని గుంపులుగుంపులుగా చేర్చి కరోనా వ్యాప్తి చెందేందుకు కారణ మైయ్యారని అన్నారు. అనంతరం అదికారపార్టీ ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య మాట్లాడుతు వైసిపినా య కులు దొడంరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలుగుదేశం నాయకులకు సిగ్గుండాలా అని అన్నారు. కనిగిరి రిజర్వాయర్‌కి తూట్లు పడి వందల కోట్లు గ్రావిల్ దోచుకొని పోతుంటే ఆపలేని మీకు సిగ్గుండాలా ! ఎవ్వరికి సిగ్గుండాలి! అని వారు ప్రశ్నించారు. ఐఎబి సమావేశాన్ని ముట్టడించి మొదటి కారుకు ఉద్యమం చేసి మొదటి కారుకు నీరు తెచ్చుకున్నామని అన్నారు. దినేష్‌రెడ్డి ఉద్యమాన్ని చూసి సాక్షాత్తు ముఖ్యమంత్రి కార్యలయం నుండి ఆదేశాలు వచ్చిన మాట నిజం కాదా అని ప్రశ్నించారు. నాలుగున్నార సంవత్సరాల కాలంలో నియోజకవర్గా న్ని దోచుకు తిన్న నాయకులు మీరు అని విమర్శించారు. ఈకార్యక్రమంలో అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, తెలుగుదేశం జిల్లా రైతు సంఘం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, బత్తల హరికృష్ణా, దొడ్ల కోదండ రామిరెడ్డి, జూగుంట పురుషోత్తమ్, జూగుంట పురుషోత్తమ్, తాళ్ల నరసింహస్వామి, దుగ్గిశెట్టి హరినాద్ , మైనార్టీనాయకులు అక్తర్, జాఫర్, చోటు, సొల్లేటి ప్రభాకర్, నెల్లూరు దయాకర్‌రెడ్డి, దశరద్, గాదంశెట్టి శ్రీనివాసులు, మహేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన కులగణన శిక్షణా తరగతులు




**బిట్రగుంట, నవంబరు 21 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ కా ర్యాలయంలో గత రెండు రోజుల నుండి పంచాయతీ, సచివాలయ కార్యదర్శులకు, వాలంటీర్లకు కులగణ నపై జరుగుతున్న శిక్షణా కార్యక్ర మా లు మంగళవారం ముగిశాయి. ము గింపు కార్యక్రమంలో మండల ప్రత్యే కాధికారి, జిల్లా సంక్షేమ అధికారి సు ధాకర్, ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావులు పాల్గొన్నారు.

## రైతులకు శిక్షణా కార్యక్రమాలు



**బిట్రగుంట, నవంబరు 21 ప్రభాతవార్త** మండలంలోని ఉమామహేశ్వరపురం, అల్లిమడుగు, ఎస్వీపాళెం గ్రామాలలో ఆత్మ సౌజన్యంతో మంగళవారం రైతు భరోసా కేంద్రాల స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ శాఖ అధికారిణి పి.శైలజాకుమారి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో 120 రోజుల కాలపరిమితి కల్గిన వరి రకాల్ని సాగుచేసుకోవాలని సూచించారు. విత్తనం కొనుగోలు చేసిన వెంటనే మొలక శాతం నిర్దారించుకోవాలని తెలిపారు. విత్తనం విత్తే సమయంలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం పంటల ఉత్పత్తి విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కె.కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వరి పంటలో ఎరువులు, కలుపు యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. రైతులు ద్రవరూప జీవన ఎరువులు తప్పనిసరిగా వాడాలని, ద్రవ రూప జీవ ఎరువులు తిరుపతిలో ప్రాంతీయ పరిశోధన కేంద్రంలో అందుబాటులో వున్నాయని తెలిపారు. జిల్లా వనరుల కేంద్రంవ్యవసాయాధికారి జి.మధురిమ, మండల వ్యవసాయాధికారిణి ఎస్.విజయలక్ష్మిలు రైతులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె పరిధిలో గల వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## వర్గీకరణ పేరుతో అన్నదమ్ములుగా వున్న
## మాల మాదిగల ను విడదీయవద్దు

**బిట్రగుంట, నవంబరు 21 ప్రభాతవార్త** వర్గీకరణ పేరుతో అన్నదమ్ములుగా వున్న మాల, మాదిగలను తమ స్వార్ధం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందాకృష్ణమాదిగ విడదీయవద్దని అంబేద్కర్ ఇండియన్ మిషన్ కావలి డివిజన్ కన్వీనర్ బత్తుల రవిచంద్ర విజ్ఞప్తి చేశారు. మందాకృష్ణ మాదిగ బిసిలు ముఖ్యమంత్రి కావాలని తెలంగాణాలో బిజెపికి మద్దతు పలకడం ఎంతవరకు సమంజసమన్నారు. గతంలో కమ్మ సామా జిక వర్గమైన చంద్రబాబునాయుడుకు తన స్వార్ధం కోసం మద్దతు ఇచ్చి మాల, మాదిగల మధ్య ఐక్యతని దెబ్బతీశాడన్నారు. తెలంగాణాలో బహుజన సమాజ్ పార్టీ తరపున రిటైర్డ్ ఐపిఎస్ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్, దళిత బిడ్డ బర్రెలక్క శిరీష స్వతంత్ర అభ్యర్ధులుగా పోటీలో వున్నారన్నారు. వారికి మద్దతు పలకకుండా ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభలో బిజెపి మద్దతు పలుకుతూ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. దళితులను ముఖ్యమంత్రి పదవిలో చూడాలన్న సామాజిక సాధికారత పాటించి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని కోరారు.

## అల్పపీడన ద్రోణి వల్ల అప్రమత్తంగా ఉండండి

**బిట్రగుంట, నవంబరు 21 ప్రభాతవార్త** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ఉపరితలం దృష్టిలో వుంచుకొని మత్స్యకారులు తీర ప్రాంతాలలో వేటకు వెళ్లవద్దని తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్ తెలిపారు. మండలంలో సోమవారం రాత్రి నుండి చిరుజల్లులతో కూడుకున్న వర్షం కురుస్తుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## రాహుల్‌గాంధీ నోరు అదుపులో పెట్టుకో

**నెల్లూరు నవంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** మొన్న జరిగిన ప్రపంచ వరల్డ్ కప్ మ్యాచ్ చూసేందుకు వచ్చిన దేశప్రధాని నరేంద్రమోదీని చెడు శకునమని జాతీయ కాంగ్రెస్ పార్టీ పిల్ల నేత రాహుల్ గాంధీని నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఒక జాతీయ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ ప్రధానిని పట్టుకుని ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ప్రపంచంలోనే ప్రధానిని ఏవరైనా అగౌరవంగా మాట్లాడిన వ్యక్తి ఏవరైనా ఉన్నారంటే అది ఒక్క రాహుల్‌గాంధీయేనని ఆయనని రేడియో గైడ్‌గా పని చేసుకోవాలని సూచించాడు. గూగుల్‌లో చెడు శకునం అని కొడితే, అది రాహుల్‌గాంధీ అని చూపిస్తోందని వివరించారు. కాంగ్రెస్‌పార్టీ ఊచకోత పార్టీకి నైజమన్నారు. ఇకనైనా రాహుల్‌గాంధీ సంస్కారవంతంగా మాట్లాడడం నేర్చుకోవాలని ఆ ప్రకటనలో యశ్వంత్‌సింగ్ పేర్కొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**నెల్లూరు నవంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** జిల్లావ్యాప్తంగా గత రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతవాసులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, మంగళవారం తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పద్రోణి కారణంగా పడుతున్న భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకి అందుబాటులో ఉండాలని కోరారు. నగరంలో ఉన్న లోతట్టు ప్రాంతవాసులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నారాయణ సూచించారు.

## మత్స్యకారుల్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి



**కావలి రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త** ప్రాణాలను సైతం లెక్కచే యకుండా మత్స్యసంపదను కాపాడి ఆర్థిక వనరులు చేకూరుస్తున్న మత్స్య కారులను వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చాలని మత్స్యకార సంఘం నాయ కులు, సామాజిక కార్యకర్త ఐ.సాయిప్రసాద్ కోరారు. ఆకస్మాతుగా వచ్చే బీ కర తుఫాన్‌లు, ప్రళయాలు వచ్చే సమయాలలో మత్స్యకారులకు పునరా వాసం కల్పించేందుకు ప్రభుత్వం నిర్మించిన పునరావాస కేంద్రాలు శిథిలా వస్థలో వున్నాయని తెలిపారు. వాటిని వెంటనే ఆధునీకరించి మత్స్యకా రులు, తీర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి వారికి రక్షణ ఏర్పాట్లు చేయాలని కోరారు. సముద్రంలోకి మురికి నీరు, వ్యర్ధాలు రాకుం డా జాగ్రత్తలు తీసుకొని మత్స్యసంపదను పెంచుకుంటే ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని తెలిపారు. కాలు ష్యం వల్ల సముద్రంలో చేపలు చనిపోవడంతో మత్స్యసంపద కరవు అవుతుందని తెలిపారు. దీనివల్ల మ త్స్యకారులకు చేపలు దొరకక వేట కోసం దూరప్రాంతాలైన మంగుళూరు, ఒడ్సి, తమిళనాడులకు వెళుతు న్నారని తెలిపారు. అలా సుదూర ప్రాంతాలకు వెళ్లినప్పుడు ఒక్కోసారి కదలి గాంఢ్రింపుకు బలవుతున్నా రన్నారు. అలాంటి మత్స్యకారులను గుర్తించి ప్రభుత్వం వారికి ఉచిత భీమా కల్పించాలని కోరారు. అలాగే పోర్టు కోసం సేకరించిన మత్స్యకార గ్రామాలను దత్తత తీసుకొని ఆదుకోవాలని తెలిపారు. మత్స్యకారులకు రాయితీతో డీజల్, మరపడవలు, ఇంజన్ బోట్లు, తదితర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సముద్ర జలాలు కలుషితం కాకుండా మత్స్య సంపదను కాపాడుకొని ఆర్థిక మాంద్యం పెంచుకునే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

## నేడు ఉదయగిరి మండలంలో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం



**ఉదయగిరి, నవంబర్21, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని టిటిడి కళ్యాణమండపంలో నవంబర్ 22వ తేదీ కలెక్టర్ స్పందన కార్యక్ర మాన్ని ఉదయగిరి తహశీల్దార్ తానా శ్రీనివా సులురెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ముందుగా ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేయాలనుకున్న ఈ కా ర్యక్రమం వర్షం కారణంగా ఉదయగిరిలోని టిటిడి కళ్యాణమండపానికి మార్చుబడిందని తెలిపారు. ఉదయగిరి మండల గ్రామ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో జిల్లా కలెక్టర్‌కు సమర్పించినట్లయితే తక్షణమే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్‌తో పాటు, జాయింట్ కలెక్టర్, జిల్లా ఉన్నతాది కారులు, అన్ని శాఖలకు సంబంధించిన జిల్లా స్థాయి అధికారులు హాజరవుతారని ప్రజలు తమ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించుకోవడానికి వీలు కలుగుతుందని తెలిపారు. గ్రామల నుండి వచ్చే ప్రజలు తమ సమస్యకు సంబంధించిన దస్తావేజులు తీసుకుని ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల లోపు కలెక్టర్‌కు నివేదించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి తహశీల్దార్ తానా శ్రీనివాసులురెడ్డితో పాటు, ఈఓపిఆర్డి మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ సారధిని మళ్లీ ఆశీర్వదించండి

**వరికుంటపాడు, నవంబర్ 21, ప్రభాతవార్త :** అన్ని వర్గాల్లో పేద ప్రజలకు మేలు చేకూరాలంటే జగన్‌మో హన్‌రెడ్డికి మరోసారి అధికారం ఇచ్చి ఆశీర్వదించాల్సిన భాధ్యత మనందరి పై ఉందనీ వైకాపా మండల కన్వీనర్ మందలపు తిరుపతినాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీఅహ్మద్ లు అన్నారు. మండలంలోని తూర్పుబోయమడుగుల సచివాలయంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని వైకాపా జిల్లా ఎగ్జి క్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు, సర్పంచ్ చల్లకొలుసు నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వైకాపా జిల్లాఎగ్జిక్యూటివ్ మెంబర్ మాగంటి శ్రీనివాసులు మా ట్లాడుతూ జగనన్న ప్రభుత్వం వచ్చిన సచివాలయాలు, విలేజ్ క్లీనిక్ లు, ఆర్బీకే లు నిర్మించారనీ. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా నాడు నేడు పనులతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారనీ, అలాగే ఇంగ్లీష్ మీడియం ను అమలు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమములో మాజీ ఎఎంసి చైర్మన్ షేక్ అలీ అహ్మద్ మాట్లాడుతూ ఏపిలో ప్రవేశపెట్టిన పథకాలను ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రల్లోను అమలు చేస్తున్నారన్నారు. తూర్పు బోయమడుగుల సచివాలయంలో ఇప్పటి వరకు 4098 మందికి 12,65,43,497 కోట్లు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డిబీటీ) లబ్దిపొందారనీ, మరో 1760 మందికి 6,46,97,261 కోట్లు పరోక్ష ప్రయోజనాలు(నాన్ డిబీటీ) లబ్దిపొందారనీ, మొత్తం 5858 లబ్దిదారులకు రూ.19,12,40,758 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చేశారు. ఈ విధంగా ప్రతి సచివాలయం పరిధిలో అభివృద్ధి, సంక్షేమం అందించిన నేత జగన్‌మోహన్‌రెడ్డి కావున సంక్షేమ సారధిని మళ్లీ గెలిపిం చాలనీ కోరారు. ఈ కార్యక్రమములో సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు, మండల జెసిఎస్ కన్వీనర్ బొద్దు వెంకటేశ్వర్లురెడ్డి, ఎంపిడిఓ శ్రీదేవి, ఎంఎల్ఓ నారాయణరాజు, తూర్పు చెన్నంపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, నాయకులు కుందూరుకొండయ్య, మాగంటితి రుపతయ్య, గవదకట్ల మల్లికార్జు న, మాల కొం డారెడ్డి, చెన్నారాయుడు, మాలకొండరాయుడు, చెన్నకేశవులు, మధుసూదన్, తిప్పిరిబోయిన నారాయణ, బంగారు బాబు, ఎల్ఐసి నారాయణ, మహిళ నేతలు బత్తిన కొండమ్మ, యేదుపాటి సరోజనమ్మ, పంచాయతీ కార్యదర్శి పుష్పలత, వెల్ఫేర్ అసిస్టెంట్ బాలగంగులు, వాలంటీర్లు, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులకు అభినందన




కోవూరు, నవంబరు21 ప్రభాతవార్త :కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థినులు ఇటీవల నెల్లూరులో జరిగిన అండర్ 17, 19 వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం పాఠశాల ఆవరణలో వెయిట్ లిఫ్టింగ్ జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి ప్రత్యేకంగా అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన 15 మంది విద్యార్థులు కర్నూలు జిల్లాలోని మిలిటరీ కాలనీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 23 నుంచి 25 వరకూ నిర్వహించే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్రస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ పోటీల్లో కూడా తమ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. తమ పాఠశాల విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలను వెలికితీసేలా కృషిచేసిన పీడీ దేవిక, పీఈటీ వెంకటసుబ్బమ్మలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

## రానున్నది వైసీపీ ప్రభుత్వమే



కోవూరు, నవంబరు21 ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో తిరిగి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి అధికార పీఠం ఎక్కడం ఖాయమని నేతలు పేర్కొన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామసచివాలయం 1లో మంగళవారం జగనన్న ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షేమపథకాలు అందించి పేదలకు ఎంతో మేలు చేశారన్నారు. అభివృద్ధిలో సైతం అందరికీ ఆదర ంగా ముఖ్యమంత్రి నిలుస్తున్నారన్నారు. గత ప్రభుతవ ంలో ప్రభుత్వపథకాలు రావాలంటే చేయితడిపితేనే వచ్చేవన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అర్హత ఉంటే పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఎన్నికలు వస్తున్నాయని ప్రతిపక్షాలు కల్లబొల్లి మాటలు చెప్పి ముందుకు వస్తున్నారని వారి మాటలు నమ్మి ముందుకు వచ్చే పరిస్థితులు లేవన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పయనింపచేస్తున్న ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని మంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. అంతకు ముందు సచివాలయంలో డిస్ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, గ్రామసర్పంచి లక్ష్మీనారాయణ, మండల కన్వీనర్ సుబ్బారెడ్డి, ఉపసర్పంచి అహ్మద్, రాధాకృష్ణ, షాజహాన్, కే ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## వవ్వేరు సచివాలయ2లో జెండా ఆవిష్కరణ



**బుచ్చి నవంబర్ 21 ప్రభాతవార్త**బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలోని వవ్వేరు2 సచివా లయంలో డిస్ప్లే ఆప్ వెల్ఫేర్ స్కీం బోర్డునుటౌన్ అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి ఆవిష్కరించారు .మొ దట జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డిమాట్లాడుతు ప్రజలకు మెరుగైన పరి పాలన అందించాలని రాష్ట్రంలో సచివాలయాలను ఏర్పాటు చేసిన గొప్ప ముఖ్యమంత్రి జగన్‌మోహ న్‌రెడ్డి అని ఆమె కొనియాడారు. వవ్వేరు సచివాల యం బోర్డు నందు 2019 నుండి ఇప్పటి వరకు వవ్వేరు, 2 సచివాలయ పరిధిలో ప్రత్యక్షంగా, పరోక్షంగా చేకూరిన లబ్ది మొత్తం వెల్ఫేర్ స్కీం బోర్డులో తెలియజేయడం జరిగిందని అన్నారు. భారతదేశం చరిత్రలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమపథకాలు ఇంత వరకు ఎవ్వరు చేయలేదని అన్నారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు కంతా అనంతమ్మ, బెల్లం మల్లారెడ్డి, యానాదిరెడ్డి, మల్లి, ప్రమీలమ్మ, షాదు, అకిల్, సుమన్, గృహసారధులు, సచివాలయ సిబ్బం ది, పాల్గొన్నారు.

## మార్పులు చేర్పుల్లో అలసత్వం తగదు



**వరికుంటపాడు, నవంబర్ 21, ప్రభాతవార్త :** బిఎల్‌ఓలు ఓట్ల మార్పులు, చేర్పుల్లో అలస త్వం వహించకుండా, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చేపట్టాలనీ తహశీల్దార్ నేలపాటి మ ల్లికార్జున అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యా లయంలో మంగళవారం బిఎల్వోల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నేలపాటి మల్లికార్జున మా ట్లాడుతూ డిసెంబర్ మొదటి శని, ఆదివారాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నందున బిఎ ల్వోలు తప్పక బూత్ ల్లో అందుబాటులో ఉండాలనీ సూచించారు. మార్పులు, చేర్పుల కోసం వచ్చే ప్రతి క్లైమ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాతే అప్రూవల్ ఇవ్వాలనీ సూచించారు. విధుల్లో బిఎల్వోలు అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవనీ హెచ్చరించారు. డిప్యూటి తహశీల్ధార్ నర్సా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్ప ఆలయంలో అన్నదానానికి విశేష స్పందన

**రాపూరు, నవంబరు21ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా నిర్వహిస్తున్న మండల కాల(41 రోజులు) అన్నదానం కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తునహజరైతున్నారు. అన్నదాన కార్యక్రమంలో 8వ రోజైన మంగళవారం ఉదయం స్వామి వారి ఆలయంలో ఉదయంప్రత్యేక, పూజలు, భజనలు నిర్వహించి మద్యాహ్నం అయ్యప్ప స్వాములకు, గోవింద స్వాములకు, స్వామి వారి భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం శ్రీ మహావిష్ణువు ధ్వజస్థంబం వద్ద అకాశ దీపం వెలిగించిన అనంతరం స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, భజనలునిర్వహించారు. తదుపరి మాలాధారణ చేసుకున్న స్వాములకు రాత్రి బిక్ష కార్యక్రమం నిర్వహించారు. మద్యాహ్నంరాత్రి రెండు పూటలా స్వాములకు భిక్ష కార్యక్రమానికి ఆమెరికాలో నివాసం వుంటున్న కొప్పల ప్రతాప్ రెడ్డి, పావనీ రెడ్డి వారి కుమార్తెలు హాన్సికా, లాలిత్యాలు కుటుంభ వ్యవహరించారు. పెద్ద ఎత్తున స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మండలంలో విస్తృతంగా ఎస్.ఎస్.ఆర్ నాయుడు సేవలు

**రాపూరు, నవంబరు21ప్రభాతవార్త** గతంలో ఎన్నడూ లేని విధంగా భారతీయ జనతా పార్టీ వెంకటగిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఎస్.ఎస్.ఆర్‌నాయుడు రాపూరు మండలంలో పేదలకు విస్తృతంగా సేవలు అంది స్తున్నారు. మంగళవారం ఆయన రాపూరుఎస్సీ కాలనీలో ప్రధానమంత్రి ఉజ్వలా యోజన పథకం ద్వారా పేదలకు ఉచిత గ్యాస్ స్టవ్‌లు, సిలీండర్లు, లైటర్లుపంపిణీ చేశారు. గతంలో ఎప్పుడు గ్యాస్ కనెక్షన్ కావాలన్నా పేదలు రాజకీయ నాయకుల వద్దకు కాళ్లకు చెప్పులుఅరిగేలా తిరిగే వారు. ఆయితే ఎస్.ఎస్.ఆర్ నాయుడు బిజెపి ఇన్‌చార్జ్‌గా భాద్యతలు స్వీకరించిన నాటి నుండిఆయన పేదల కోరకు విస్తృతంగా మండలంలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు వారి సమస్యలను మండల స్థాయి అధికారులకు, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. సోమవారం రాపూరులో ఎస్సీ కాలనీలో ఎస్ఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ 2016 మే ఒకటో తారిఖు ప్రధానమంత్రి ఉజ్వల యోజనను మన ప్రధాని నరేంద్రమోడి ప్రారంబించారన్నారు. నాటి నుండి ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 9 కోట్ల 77 లక్షల18 వేల 824 వంట గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పేదలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రధానమంనరతిఉ జ్వల యోజన ద్వారా గ్యాస్ సిలిండర్ అవసరమైన వారు సమీపంలోని గ్యాస్ ఏజన్సీని కాని బిజెపి నాయ కులవద్దకు వారి ఆధార్, రేషన్, బ్యాంకు వివరాలను చేర్చితే వాటిని అన్‌లైన్ చేసి సిలీండర్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు మండల బిజెపి ఆధ్యక్షుడు దూడల పెంచలయ్య ,కి షాన్ మోర్చా జిల్లాఉపాధ్యక్షుడు సామర్ల జయసింహ్, మహిళా నాయకురాలు అంజలీ దేవి, యువమోర్చా ఆధ్యక్షుడు ప్రదీప్ రెడ్డి, ఎస్సీ మోర్చా నాయకుడు బాస్కర్, పెంచలయ్య, పెద్ద ఎత్తున బిజెపి నాయకు లు, కార్యకర్తలు, ఉజ్వలా లబ్దీదారులు హాజరైనారు.

## కాకర్ల సేవలు ప్రశంసనీయం



**సీతారామపురం నవంబర్ 21 ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ టిడిపినాయకులు కాకర్ల సురేష్ ఏర్పాటు చేసిన కాకర్ల చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో నియోజకవర్గంలోని పేద ప్రజలకోసం ఎన్‌టిఆర్ సంజీవిని ఆరోగ్య రధం ద్వారా ఉచిత వైద్యసేవలు, ఉచిత మందులు పంపీణి చేస్తున్న విషయం విదితమే అందులో భాగంగా 182 వ రోజు సీతారామపురం మండలంలోని నెమళ్లదిన్నె పంచాయితీ గంగవరం హైస్కూల్ వద్దకు వచ్చి ఆరోగ్య సమస్యలు ఉన్న గ్రామస్తులకు ఉచితంగా వైద్యపరీక్షలు చేయడంతోపాటుగా ఉచితంగా మందులు పంపీణితోకూడన వైద్యసేవలు అందించడం జరిగింది. 95 మంది గ్రామస్తులు డాక్టర్లను వివిధ ఆరోగ్య సమస్యలతో సంప్రదించడం జరిగింది. 62 మంది కంటి చూపు సమస్యలకు గాను మొత్తం 157 మంది చికిత్స తీసుకున్నారు. వీరందరికి ఉచితంగా మందులు పంపీణి చేయడం జరిగింది. కాకర్ల సురేష్‌ని నియోజకవర్గ ప్రజలు అన్నాక్యాంటిన్, చిరువ్యాపారస్తులకు ఉచితంగా తోపుడు బండ్లు పంపీణి, టైలరింగ్ శిక్షణ, బ్యూటిషయన్ శిక్షణ, ఉచితంగా కారు డ్రైవింగ్, పెళ్లి కానుక వాటిపట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్టు కో ఆర్డినేటర్ సుమన్, ట్రస్టు సభ్యులు తిరుపతయ్య, టిడిపినాయకులు ఇజ్రాయిల్, తదితరులు పాల్గొన్నారు.

## కులగణనపై అవగాహన కార్యక్రమం



**సైదాపురం, నవంబర్ 21, ప్రభాతవార్త** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇన్‌ఛార్జి ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ ఆధ్వ ర్యంలో మండల పరిధిలోని చాగ ణం, చాగణంరాజుపాలెం, చీక వోలు, దేవరవేమూరు, పోత గుంట, గులించర్ల గ్రామ సచివా లయంలోని విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బందికి, గ్రామ వాలంటీర్లకు మంగళవారం కులగణన సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి డిసెంబరు 3వ తేదీ వరకు సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఇంటిని సందర్శించి వారికి సంబంధించిన కులం వివరాలు, ఆదాయం వ్యవహారాలకు సంబంధించి అవగాహన తెలపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దయాకరరావు, ఎంఓటీలు, జిలానిబేగ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య



**కోవూరు, నవంబరు21 ప్రభాతవార్త :** కోవూరు మండలం వేగూరు పల్లిపాళెం ప్రాంతానికి చెందిన గండవరపు మహిత మంగళవారం ఉదయం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. వేగూరు పల్లిపాళెం గ్రామానికి చెందిన థామస్ అనే యువకుడు ప్రేమించి ప్రేమవివాహం చేసుకున్న అదే గ్రామం పల్లిపాళెంకు చెందిన గండవరపు మహిత(25) అక్కడే జీవనం సాగి స్తున్నారు. థామస్ ఆటో నడుపుతూ మద్యానికి బానిసయ్యాడు. రోజూ మహితను వేదింపులకు గురిచేస్తుండేవాడు. సోమవారం రాత్రి ఇరువురి మధ్య వాగ్వివాదాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మహిత ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ మేరకు సంఘటనా స్థలాన్ని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ పరిశీలించి పోస్టుమార్టమ్‌నిమిత్తం ప్రభుత్వవైద్యశాలకు తరలించారు.

## రాష్ట్ర నెట్‌బాల్ జట్టుకు పాటూరు విద్యార్థిని ఎంపిక

**కోవూరు, నవంబరు21 ప్రభాతవార్త :** కోవూరు మండలం పాటూరు గ్రామంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్ సింధు ఎనిమిదో తరగతి విజయవాడలో జరుగుతున్న అంతర్‌జిల్లాల పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచి రాష్ట్ర నెట్‌బాల్ జట్టుకు ఎంపికైందని హెచ్‌ఎం గణపతి వెంకటేశ్వర్లునాయుడు మంగళవారం తెలిపారు. తమ పాఠశాల విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాలను వెలికితీసి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యేలా కృషిచేసిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ భీమతాటి వెంకటరామయ్యను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇప్పటికే తమ పాఠశాల విద్యార్థులు వివిధ పోటీల్లో జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.

## పునరావాస, సహాయ కార్యక్రమాల్లో పాల్గొనండి



**నెల్లూరు నవంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** జిల్లావ్యాప్తంగా పడుతున్న వర్షాల దృష్టిలో ఉంచుకుని ప్రతి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులైన నాయకులు, కార్యకర్తలు పునరావాస, సహాయ కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని హరనాథ పురంలో ఉన్న ఆయన నివాసం నుంచి వీడియో కాల్ ద్వారా విలేకరుల తో మాట్లాడారు. బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో నేడు, రేపు వర్షాలు విస్తారంగా పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ కేంద్రం సూచించిందన్నారు. దానిని దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం వద్ద బాధితులకు సహాయ సహకారాలు అందించాలని ఆలోచించలేకపోయినా మన వంతు సహకారం, మానవత్వంతో పునరావాస కార్యక్రమాల్లో పాల్గొని బాధిత ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ అన్నిరకాల సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## టీడీపీలో చేరిన మహిళలు



**నెల్లూరు నవంబర్ 21, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గంలోని 29వ డివిజనుకు చెందిన స్థానిక నేతలైన ఉమ, మధుబాలల నేతృత్వంలో దాదాపు 200మంది మహిళలు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమక్షంలో రూరల్ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ టీడీపీ, జనసేన కూటమి అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తు న్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఏంతైనా ఉందన్నారు. నాకు అండగా నిలుస్తున్న రూరల్ ప్రజలకు అండగా నావంతు ప్రోత్సాహాన్ని వారికి అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, కనపర్తి గంగాధర్, గుద్దేటి చెంచయ్య, అవర శ్రీనివాసులు, ఆవుల వెంకటేశ్వర్లు, తిప్పిరెడ్డి మమతారెడ్డి, జిలాని, అస్లాం, నాగేశ్వరరావు, గీతాకృష్ణ, కృష్ణ, శివసాయి, మస్తాన్‌బి, పవన్‌కుమార్, జహీర్, దేవి, మహాలక్ష్మి, ప్రసన్న, వరలక్ష్మి, అయేషా, పద్మ, అమీనా తదితరులు పాల్గొన్నారు.

## రూ.4500 కోట్లతో కావలి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం



**కావలి, నవంబరు 21 ప్రభాతవార్త** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కావలి నియోజకవర్గంలో 4 వేల 500 రూపాయలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి మున్సిపాల్టీ పరిధిలోని 6,7 వార్డులలో మంగళవారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. 6వ వార్డులో డ్రైనేజి పనులకు శంఖుస్థాపన చేశారు. 6,7 వార్డులలో వైసిపి నాయకులు, ప్రజలు ఆయనకు భారీ స్వాగతం పలికారు. మహిళలు హారతులు పట్టి అభిమానాన్ని చాటుకున్నారు. జోరువానను సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కావలి నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. కొన్ని చిన్నచిన్న సమస్యలు వున్నా వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం రోడ్లు, డ్రైన్లు ఇబ్బందికరంగా వున్నాయని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా సియంగా జగన్మోహన్‌రెడ్డి వస్తారని నాడు-నేడు ద్వారా స్కూల్స్ ఏ విధంగా అభివృద్ధి చెందాయో అదే విధంగా రోడ్లు, డ్రైన్లు బాగుపడుతాయని తెలిపారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి కావలి నియోజకవర్గంలో జరుగుతుందన్నారు. మంచి చేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కావాలా, అబద్దపు హామీలు ఇచ్చే నారా చంద్రబాబునాయుడు కావాలో తేల్చుకోవాల్సిన అవసరం వుందని తెలిపారు. రానున్న ఎన్నికలలో మరలా సియంగా జగన్మోహన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జనిగర్ల మహేంద్ర యాదవ్, కనమర్లపూడి వెంకట నారాయణ, అమరా వేదగిరి సుబ్బరాయుడుగుప్తా, కుందుర్తి శ్రీనివాసులు, కుందుర్తి కామయ్య, మండలి కృష్ణారావు, పొనుగోటి అనూరాధ, షమా రహీం, పర్వీన్‌జాన్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల హెచ్చరికతో కదిలిన ఇరిగేషన్ అధికారులు




**తోటపల్లిగూడూరు, నవంబర్ 21, ప్రభాతవార్త** రైతుల హెచ్చరికతో ఆగమేఘాల మీద తూతూ మంత్రంగా ఇరిగేషన్ అధికారులు పనులను ప్రారంభించారు. తోటపల్లిగూడూరు మండలం కోడూరు కాలువ చింతోపు పేడూరు మార్గంలో నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో పొంతన లేని నిర్ణయాలతో తూము నిర్మాణ పనులు చేపట్టారు. పనులు అసంపూర్తిగా వదిలేయడంతో రైతుల రాకపోకలకు వ్యవసాయ పనులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. సంబంధిత శాఖాధికారులు స్పందించకపోవడంతో ఆదివారం స్థానిక టీడీపీ యువనేత పయనం కోటేశ్వరావు ఆధ్వర్యంలో రైతులు వంతెన వద్ద ఆందోళన చేపట్టారు. నిర్మాణం పూర్తి చేయకపోతే ఆమరణ దీక్షకు దిగుతామని హెచ్చరించడం జరిగింది. రైతుల హెచ్చరికతో ఎట్టకేలకు ఇరిగేషన్ అధికారులు స్పందించి దిద్దుబాటు చర్యలో భాగంగా వంతెన మరమ్మత్తు పనులు చేపట్టారు. వంతెన పనులు త్వరితగతిన పూర్తి చేస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళనను విరమించుకున్నారు.

## ఓటరు నమోదులో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి



**ఆత్మకూరు, నవంబర్21, ప్రభాతవార్త :** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ తరపున బూత్‌లెవల్ ఏజెంట్లుగా నియమించిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదులో బాధ్యత వహించాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్ గార్డెన్స్‌లో నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రానున్నది ఎన్నికల సమయం కావడంతో ఓటర్ల జాబితాపై ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలన్నారు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా బిఎల్ఏ విధుల గురించి తెలిపారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా గ్రామంలో లేనివారు, చనిపోయిన వారి ఓట్లను తొలగించే బాధ్యత తీసుకోవాలని, నూతనంగా ఓట్లు చేర్చేందుకు ఫారం - 6, ఓట్ల తొలగింపుకు ఫారం-7 బిఎల్ఏ రాసి బిఎల్ఓకు అందజేయాలన్నారు. గతంలో గ్రామంలో లేని ఓటర్ల వివరాలను అందజేసి వాటిని తొలగించాలని ఎన్నికల కమీషన్‌కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. ప్రస్తుతం ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందని, బూత్‌లెవల్ ఏజెంట్లు ఈ విషయమై పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్ 9వతేదీ వరకు మనకు అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను పాదర్శకంగా వేగంగా పూర్తిచేయాలని, ఇందుకోసం బిఎల్ఎలకు , నాయకులకు అవసరమైన సహకారం తమ కార్యాలయం నుండి అందజేస్తామన్నారు. ప్రతిఒక్కరూబాధ్యతగా ఈకార్యక్రమాన్ని నిర్వహించి రానున్న ఎన్నికలకు సిద్ధం కావాలని , ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని అందరూ కోరుకుంటున్నారని ప్రతి ఒక్కరూ ఆదిశగా కృషి చేయాలన్నారు. బిఎల్ఎలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు



**ఆత్మకూరు, నవంబర్21, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోముఖ్యమంత్రి సహాయనిధికోసం దరఖాస్తు చేసుకున్న బాధితులకు నగదు మంజూరు చేయించడం పట్ల ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం శ్రీధర్ గార్డెన్స్‌లో జజరిగిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు సంబంధించి 18.63లక్షలు ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు కావడంతో బాధితులకు ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో చేజర్ల మండలం షేక్ హిమామ్‌ఖాసిం, గుమ్మారమేష్, విజయభాస్కర్, వాకా భాస్కర్‌రెడ్డిలకు 10.65లక్షలు , సంగం మండలానికి చెందిన దుగ్గి సునందకు 2లక్షలు, ఏఎస్‌పేట మండలం హసనాపురంకు చెందిన మారం గోవర్ధన్‌రావ్‌కు 3.60లక్షలు, మ ర్రిపాడు మండలం చిలకపాడుకు చెందిన బొర్రా వెంగమ్మకు 18వేలు, ఆత్మకూరు పట్టణానికి చెందిన నాగులపాటి ప్రతాప్‌రెడ్డికి 2.20లక్షలు మంజూరావడంతో వారికి అందజేశారు. వైద్యవ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇలా బాధితులకు సిఎం సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నారని ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దర్గా సిబ్బందిపై దాడి - పోలీసులకు ఫిర్యాదు



**అనుమసముద్రంపేట, నవంబర్21, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన హజరత్ ఖాజా రహమతుల్లా నాయబే రసూల్ వారిదర్గాలో సెక్యూర్టీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్న హజరత్తయ్యపై హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు దాడి చేయడంతో గాయపడ్డాడు. వివరాల్లోకి వెళితే ప్రతిరోజు 9గంటలకు దర్గాలలో సలాములు ప్రార్థన జరిగే సమయంలో స్త్రీలకు, పురుషులకు వేరే వేరే ప్రదక్షణా ప్రదేశాలు దర్గా నిర్వాహకులు ఏర్పాటు చేసి ఉండగా హైదరాబాద్‌నుండి దర్గా దర్శనానికి వచ్చిన అయజుద్దీన్, రఫి ఉద్దీన్ అనే యువకులు స్త్రీలు ప్రదక్షణలు చేసే చోట నిలబడి ఉండడంతో గమనించిన సెక్యూర్టీగార్డ్ వారిని అక్కడి నుండి వెళ్ళాలని మందలించగా కోపోద్రిక్తులైన హైదరాబాద్ యువకులు వాచ్‌మెన్ చేతిలోని కర్ర లాక్కొని అతనిపై దాడికి పాల్పడ్డారు. ఈ విషయాన్ని గమనించిన దర్గా సిబ్బంది ఇఒ హుసేన్‌కు తెలియజేయగా ఆయన అక్కడకు చేరుకొని సర్దిచెప్పే క్రమంలో వారిపై కూడా తిరుగబడడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆమేరకు స్థానిక ఎస్ఐ నరేష్, ఎఎస్ఐ నజీర్‌బాషాలు ఆ యువకులను అదుపులోకి తీసుకోని కేసు నమోదుచేశారు. గాయపడిన వాచ్‌మెన్‌ను వైద్యచికిత్సకై ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## కావలిలో ఓ మోస్తరు వర్షం

**కావలి, నవంబరు 21 ప్రభాతవార్త** కావలి పట్టణంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి ఓ మోస్తరు వర్షం పడుతూనే వుంది. ఈ వర్షానికే మురికి కాలువులోని నీటితో వర్షపు నీరు కలిసి రోడ్లపై పరుగులు తీశాయి. దీంతో దుర్గంధం వెదజల్లి ప్రజలు, వాహనదారులు ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మురికి కాలువల్లో చెత్తాచెదారం తొలగించకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని ప్రజలు వాపోతున్నారు. ఈ వర్షంతో ప్రజలు ఇబ్బందులు పడినప్పటికీ ఇంకా వర్షాలు పడితే తాగునీటి సమస్య ఉత్పన్నం కాదన్న భావనలో వున్నారు.

## కేంద్ర సహకార బ్యాంక్ టర్నోవర్ 2వేల కోట్లు

**వింజమూరు, నవంబర్21, ప్రభాతవార్త :** జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 106సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో రైతులు, ప్రజల ఆదరాభిమానాల సహకారంతో 2వేల కోట్ల టర్నోవర్‌కలిగి రైతులకు సేవలందిస్తుందని కేంద్ర సహకార బ్యాంక్ సిఇఒ సరిత పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు లో ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం, వింజమూరు , ఉదయగిరి కోఆపరేటివ్ బ్యాంక్ సిబ్బంది, అధికారులకు సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిఇఒ సరిత మాట్లాడుతూ సహకార బ్యాంక్‌ల ద్వారా రైతులకు, ప్రజలకు సేవలందించేందుకు ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. తాజాగా వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆప్‌కాబ్ స్థాయిలో సహకార సమాక్యను ప్రారంభించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఆప్‌కాబ్, డిసిసిబి, సొసైటీలను భాగస్వాములను చేయడమేనన్నారు. తద్వారా క్షేత్ర స్థాయిలో కరెంట్, సేవింగ్ అకౌంట్‌లను, 0బాలెన్స్ అకౌంట్లను ప్రజలతో చేయించడంతో ఖాతాదారులకు సురక్ష భీమా యోజన కల్పించవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవతో కిసాన్ రుణమేళా ద్వారా డిసెంబర్ 1నుండి15వ తేదీ వరకు రైతు నేస్తం ప్రారంభమవుతుందన్నారు. 330రూపాయలతో ఖాతాను తెరిచిన రైతులు ప్రభుత్వాల నుండి ఎక్కువ ప్రయోజనాలను పొందుతారన్నారు. రైతులకు ఎస్‌టి, ఇతరులు క్రాప్, దీర్ఘకాలిక రుణాలు సకాలంలో బ్యాంక్‌కు చెల్లిస్తే అదనపు రుణాలను మంజూరు చేసి వారిని మరింత ప్రోత్సహిస్తారన్నారు. ఎన్‌డిసిసిబి ద్వారా రైతులకు, ప్రజలకు డిపాజిట్లపై అధిక వడ్డీ రేటు, రుణాలపై మిగతా బ్యాంకులకంటే తక్కువ వడ్డీరేటు సదుపాయం తమ బ్యాంక్‌ద్వారా అందిస్తామన్నారు. ప్రధానంగా వ్యవసాయదారులకు పంటరుణాలు, ఇతర స్వల్పకాలిక రుణాలు , వ్యక్తిగత రుణాలు, బంగారు ఆభరణాలపై తనఖా రుణాలు, ఫిష్ ఆంధ్రాపథకం , గ్రామీణ ప్రాంతాల్లో గృహనిర్మాణ రుణాలు , పట్టణ ప్రాంతాల్లో గృహ తనఖాపై రుణాలు, స్థిరాస్థి తాకట్టుపై ఎస్‌ఒడి రుణాలు, వ్యాపారులకు ఎస్ఎంఇ రుణాలు , కిసాన్‌చక్ర రుణాలు , సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులకు రుణాలు, ఎడ్యుకేషన్ రుణాలు అందిస్తామన్నారు. సహకార బ్యాంక్ శాఖలో లాకర్ సౌకర్యంతోపాటు మొబైల్‌బ్యాంకింగ్ సదుపాయం కూడా ఉందన్నారు. రికవరీలపై సిబ్బంది పూర్తిస్థాయిలో దృష్టిసారించాలన్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి సిఇఒను సన్మానించారు. ఈకార్యక్రమంలో సెంట్రల్‌బ్యాంక్ ఎజిఎంలు అహ్మద్‌బాషా, శ్రీనివాసులురెడ్డి, రమేష్, వింజమూరు, ఉదయగిరి, ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం సహకారబ్యాంక్‌ల మేనేజర్లు రాంనారాయణ, షేక్ మజీహ, జనార్ధన్‌రెడ్డి, నాగరాజు, సొసైటీ సిఇఒలు మేకల రమణయ్య, ఎస్.కె.ఖాజామస్తాన్, మహేంద్ర, లోక్‌నాథ్, కృష్ణారెడ్డి, సప్తగిరి, రమేష్‌రెడ్డి, పోలయ్య , పద్మనాభరెడ్డి, శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియా పోటీల్లో కాంస్య పథకాన్ని పొందిన విష్ణుప్రియ



ఎన్‌సిసి ఆల్ ఇండియా నేషనల్ క్యాంప్ మనోవాలు, మహారాష్ట్రలో జరిగిన నేషనల్ నమూనా తయారీ పోటీల్లో వై.విష్ణుప్రియ కాంస్య పథకాన్ని పొందిందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.సుజాత తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలకు పేరుతీసుకొచ్చిన విష్ణుప్రియ తల్లిదండ్రులకు మంగళవారం సన్మానోత్సవం వేడుక జరిపి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏ బాబురావు, విష్ణుప్రియకు 2వేల రూపాయలు ప్రైస్‌మనీగా అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.మధు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఆర్.టి.పి శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన డిఆర్‌డిఎ పిడి



**నెల్లూరు అర్బన్, నవంబర్21, ప్రభాతవార్త** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్ ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్(సీడాప్) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఎన్.ఆర్.టి.పి శిక్షణ కేంద్రం, మున్సిపల్ జూనియర్ కాలేజీ ఆవరణం, పొగతోటలో నెల్లూరు ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్‌డిఎ సాంబశివారెడ్డి సందర్శించారు. ప్రభుత్వం ద్వారా నిర్వహించబడుతున్న ఈ శిక్షణను, అక్కడ కల్పిస్తున్న వసతులను పరిశీలించారు. శిక్షణలో ఉన్న యువతతో ఇక్కడ కల్పిస్తున్న సదుపాయాల గురించి తెలుకున్నారు. ఎన్ఆర్ఈజిఎస్ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో 100రోజులు పని పూర్తి చేసిన కుటుంబాలలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలకు ఈ శిక్షణ చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంటర్మీడియట్ పాస్ అయిన వారు, 18నుంచి 30 సంవత్సరాలు కలిగిన ఉన్నతి పథకంలో 100రోజులు పూర్తి చేసిన కుటుంబాలలోని గ్రామీణ ప్రాంత నిరుద్యోగ మహిళలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం శిక్షణలో ఉన్న యువతకు ఉచితంగా యూనిఫాం, శిక్షణా మెటీరియల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్‌తో పాటు హైమావతి, జేడియం, ట్రైనింగ్ సిబ్బంది, నిరీక్షణ, సౌజన్య, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణకు ఆసక్తి కలిగిన వారు 9493513896కు సంప్రదించాలని తెలియజేశారు.

## జగనే మళ్లీ ఎందుకు కావాలో సంక్షేమ పథకాలే చెబుతాయి



**విడవలూరు, నవంబర్21, ప్రభాతవార్త** రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ఎందుకు అవసరమో తఆను చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలే చెబుతాయని కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం రామతీర్థం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి 43లక్షల రూపాయలతో అంతర్గతరోడ్లు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా పథకాలను అమలు చేస్తున్నారన్నారు. సోమశిల నీటి శాతం తక్కువగా ఉన్న నియోజకవర్గంలోని రైతులకు 2లక్షల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. దీనిపై పసుపు చొక్కాలు వేసుకుని టిడిపి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పసుపు వేషగాల్లకు రానున్న రోజు ల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పి మళ్లీ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి పూండ్ల అచ్యుత్‌రెడ్డి, మండల కన్వీనర్ నవీన్‌రెడ్డి, డీసీఎంస్ చైర్మన్ వీరి చలపతి, జడ్పిటిసి సభ్యులు తుమ్మల లక్ష్మయ్య, వైస్ ఎంపీపీ ఆవుల శ్రీనివాసులు ,సర్పంచులు రావెళ్ల మల్లికార్జున, బెల్లంకొండ శ్రీధర్, నెల్లూరు చెంచురత్నం, రామలింగేశ్వర స్వామిలాయ చైర్మన్ చంద్రయ్య, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ తహశీల్దార్ భానుప్రకాష్, వీఆర్వో నరసయ్య, పంచాయతీ కార్యదర్శి సమంత్, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధికారులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ హాస్పిటల్‌లో చిన్నపిల్లలకు ఉచితంగా పరీక్షలు

**కావలి రూరల్, నవంబరు 21 ప్రభాతవార్త** కావలి క్రిస్టియన్‌పేటలోని శ్రీధర్ మల్టీ స్పెషాలిటీ చిన్న పిల్లల వైద్యశాలలో మంగళవారం చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు వచ్చే కంటి చూపు, వినికిడి, థైరాయిడ్ సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ఐఎపి ప్రెసిడెంట్ డాక్టర్ యం.వి.సురేష్ పాల్గొని తగిన సూచనలు, సలహాలు తెలియజేశారు. అనంతరం డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ 15 రోజులకుకొక సారి మంగళవారం ఇతర పట్టణాలకు వెళ్లకుండా చిన్న పిల్లలకు ఉచితంగా పరీక్షలు జరిపి వ్యాధి నిర్ధారణ తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. చిన్న పిల్లలు ఆరోగ్యంగా వుండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శివప్రసాద్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ ఆదాలను కలిసిన బీసీ సంక్షేమ సంఘం నేతలు



**నెల్లూరు సిటీ, నవంబర్21, ప్రభాతవార్త** నెల్లూరులోని కొండాయపాలెం గేట్ సమీపంలోని నిర్మాణదశలో ఉన్న బీసీభవన్ నిర్మాణ అంశం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌తో మాట్లాడి నిధులు మంజూరుకు కృషి చేయడం జరుగుతుందని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇంచార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఏపీ బీసీ జిల్లా సంక్షేమ సంఘం నాయకులు నెల్లూరు ఎంపీ కార్యాలయంలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. నెల్లూరులోని దరామిట్టలోని అంబేద్కర్ బవన్ సమీపంలో నిర్మాణ దశలోనే ఉన్న బీసీభవన్ నిర్మాణంకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని జిల్లా బీసీసంక్షేమ సంఘం నాయకులు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డిని కోరా రు. బీసీ భవన్ పూర్తిస్థాయిలో నిర్మించేందుకు అవసరమైన నిధులు మంజూరు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో చర్చిస్తామని ఎంపీ ఆదాల బీసీ సంక్షేమ సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. బీసీ భవనం నిర్మాణంకు నిధులు విషయమై ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించిన నేపథ్యంలో తమ విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి బీసీభవన్ పూర్తిస్థాయిలో నిర్మాణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బీసీ సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు శ్రీహరిరావు, ఉపాధ్యక్షులు సలీం, జనరల్ సెక్రటరీ చిలకపాటి మాలాద్రి, బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు కిరణ్, కరీం, సునీల్, మహిళా నేతలు, యశశ్విని, శైలజ, బీసీ ఉద్యోగ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 30వ డివిజన్ నుండి 250మంది టిడిపి నుండి వైసీపీలోకి చేరిక



**నెల్లూరు సిటీ, నవంబర్21, ప్రభాతవార్త** మండుటెండయినా జోరు వానైనా ఆయన వైపు అందరి చూపు, ఆయన ఎక్కడుంటే అక్కడే అభివృద్ధి, ఏశుభ ముహూర్తాన నెల్లూరు నియోజకవర్గ బాధ్యతలు తీసుకున్నారో అప్పటి నుండి నేటివరకు రూరల్ నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీస్తుంది, అదే స్థాయిలో ఆదాలన్న మంచితనం, సమర్థవంతమైన నాయకత్వంపై పూర్తిస్థాయిలో నమ్మకంతో వైసీపీలోకి వలస జోరు కొనసాగుతోంది. 30వ డివిజన్‌లో 250మంది టీడీపీ మద్దతుదారులు ఆ పార్టీకి రాం..రాం చెప్పి రూరల్ ఎమ్మెల్యే నాయకత్వంపై నమ్మకంలేక వైసీపీ సీనియర్ నేత రామిరెడ్డి ఆధ్వర్యంలో ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. ఆదాల అన్నపై సంపూర్ణ విశ్వాసంతో ఇకనుండి వైసీపీలో కొనసాగుతూ ఎంపీ ఆదాల అన్నకు అండగా ఉంటామని, వచ్చే ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీ ఇచ్చేందుకు కృషి చేస్తామని వైసీపీలో చేరిన ఖాసిం మీడియాతో తెలిపారు. ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ నుండి వైసీపీలో చేరిన వారిలో చెరుకుపల్లిపద్మ, బీబీజాన్, విజయ, నర్మద, నందకిషోర్, అశోక్, కృష్ణ , శ్రీనివాసులు, ఈశ్వరమ్మ, తదితరులతోపాటు 250మంది వైసీపీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్, విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు స్వర్ణ వెంకయ్య, పాలకీర్తి రవి, కోఆప్షన్ సభ్యురాలు మొబీనా, ఆదిరెడ్డి, రామయ్య, పద్మజ, నరసింహారావు, రోజారాణి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.